క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీకే ముస్లింల మద్దతు



ఓటు అభ్యర్థిస్తున్న ఫయాజ్ బాషా

తాడిపత్రి: ముస్లింలకు అన్ని రకాలుగా అండగా ఉండి, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లింలు మద్దతు ఇవ్వాలని 2వ వార్డు కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు హీరాపురం ఫయాజ్ బాషా కోరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తరఫున ఆయన మంగళవారం రెండో రోజు వార్డులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ముస్లింలందరిపైనా ఉందన్నారు. అలాగే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో 20 వ వార్డు కౌన్సిలర్ రఫి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ చిచ్చా, నాయకులు వలి, రియాజ్, షఫి, జునైద్, అస్లాం, షామీర్, మాయకుంట సూరి తదితర ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం



గుండాల తండా గ్రామంలో ఓటు అభ్యర్థిస్తున్న నైరుతీరెడ్డి, నిషితారెడ్డి

గుంతకల్లు రూరల్: వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కూతుర్లు నైరుతీరెడ్డి, నిషితారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని గుండాల తండా, మొలకలపెంట, మొలకలపెంట తండా గ్రామాల్లో ఎంపీపీ బీవీ మాధవి, వైస్ ఎంపీపీ ప్రభావతితో కలసి వారు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన జగనన్నను, గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వైవీఆర్‌ను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించండి



ఓటు అడుగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 19వ వార్డులో ఆయన ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళి

పెద్దపప్పూరు: మండలంలోని పెద్దయక్కలూరులో వైఎస్సార్‌సీపీ కార్యకర్త చిన్న సుబ్బరాయుడు మృతిచెందాడు. మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ అన్ని విధాలుగా అదుకుంటుందని భరోసా ఇచ్చారు.

జగన్‌కు అండగా నిలవండి



కడదరగుట్టపల్లిలో పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తోడుగా నిలవాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని కడదరగుట్టపల్లి, క్రిష్టిపాడు, కొండుపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, బీసీ విభాగం నాయకుడు వెంకటస్వామిగౌడ్, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి వైపు నిలిచి చెడును తరిమికొట్టండి

- విశ్వాసఘాతకుడు గుమ్మనూరు జయరామ్
- టీడీపీకి చెందిన 250 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన పాల సుధాకర్, శివన్నతో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వైవీఆర్, శంకరనారాయణ, వైకుంఠం మల్లికార్జున తదితరులు

గుంతకల్లు: ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన గుంతకల్లు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌ను తరిమికొట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక సత్యనారాయణపేట టీడీపీకి చెందిన కురబ శివన్న, పాల సుధాకర్ యాదవ్‌తోపాటు దాదాపు 250 కుటుంబాలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా శంకరనారాయణ మాట్లాడుతూ 30 ఏళ్లుగా టీడీపీలో కొనసాగిన శివన్న, సుధాకర్ వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గుమ్మనూరు జయరామ్ విశ్వాసఘాతకుడన్నారు.

తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు

'ఎమ్మెల్యేకు భయం ఎంటో చూపిస్తా.. ఉచ్చ పోయిస్తా' అంటూ గుమ్మనూరు జయరాం పిచ్చివాగుడు మాట్లాడుతున్నాడని, అలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తిని కాదని వైవీఆర్ అన్నారు. రెచ్చగొట్టే మాటల ద్వారా గుంతకల్లులో ప్రశాంతతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు గుర్తించాలన్నారు.సీఎం జగన్‌పై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కు ద్వారా చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బళ్లారి మాజీ మేయర్ శశికళ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు.

టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ

టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ కురబ శివప్ప, టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు పాల సుధాకర్‌యాదవ్‌తోపాటు దాదాపు 250 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరడంతో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగలింది. రాష్ట్ర వీరశైవ డైరెక్టర్ పాటిల్ యుగంధర్‌రెడ్డి, ఒకటో వార్డు ఇన్‌చార్జ్ ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజీవిహార్ లాడ్జి అధినేత తిమ్మారెడ్డి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎస్.రామలింగప్ప. జింకల రామాంజినేయులు, మార్కెట్ యార్డు చైర్మెన్ ఎస్‌వీఆర్ మోహన్, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎద్దుల శంకర్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్, కౌన్సిలర్లు మాచర్ల శివ, మోహరున్నీషాబేగం, కె.లింగన్న, వార్డు ఇన్‌చార్జు బ్రహ్మ, మస్తాన్, పట్టణ, మండల సచివాల కన్వీనర్లు ఖలీల్, ఎన్.గోవింద్‌నాయక్, ఎస్సీ జిల్లా కార్యదర్శి బాబన్న, నాయకులు మల్లికార్జునశాస్త్రి, నూర్‌నిజామి, ఫ్లయింగ్‌మాబూ, విష్ణు, శివ, కురుబ మహదేవ్, సాంబ తదితరలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 25 మంది చేరిక

గుంతకల్లుటౌన్: పోర్టర్స్‌లైన్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత నసీబ్ యూసుఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో 34 ,35 వార్డులకు చెందిన 25 మంది యువకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆయా వార్డులకు చెందిన దాదాఖలందర్, ఖాదర్‌వలి, శశిధర్, షేక్‌ఆదిల్, సుబానీ, తాహేర్, మౌలా, అమ్మూ, పి.బాషా తదితరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మారెడ్డి, నిజామ్, రహంతుల్లా, ఫైజల్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

వైవీఆర్‌ను గెలిపించుకుందాం.. గుమ్మనూరును సాగనంపుదాం

గుంతకల్లు: నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వై.వెంకటరామిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడంతోపాటు గుమ్మనూరు జయరామ్‌ను ఆలూరుకు తరలికొట్టాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు (ఆలూరు నియోజకవర్గం టీడీపీ మాజీ ఇంచార్జ్) వైకుంఠం మల్లికార్జున పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఆయన రాక సందర్భంగా పాత గుంతకల్లులోని 3,4,5,6,7,8,9, 26 వార్డు కౌన్సిలర్లు, ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఓపన్ టాప్ జీప్‌పై ఎమ్మెల్యే వైవీఆర్, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, వైకుంఠం మల్లికార్జున ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వేలాది తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానుల జగనన్న నినాదంతో పాటు గుంతకల్లు గడ్డ వైవీఆర్ అడ్డా.. అంటూ కేరింతలతో హోరెత్తింది. వాల్మీకి సర్కిల్‌లో భారీ గజమాలలతో అతిథులకు స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆరాచకలకు కేరాఫ్ గుమ్మనూరు సోదరులు అని విమర్శించారు. మే 13న ప్రతి ఒక్కరూ పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే గమ్మనూరు గుంతకల్లును బయటకు పరుగు పెట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్.రామలింగప్ప, బళ్లారి మాజీ మేయర్ శశికళ, మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతిరెడ్డి, కసాపురం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు మల్లికార్జున, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఇరుసు పందెం పోటీలు

గార్లదిన్నె: మండలంలోని కల్లూరులో శ్రీరామనవమి పండుగ సందర్భంగా బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఇరుసు పోటీలు నిర్వహించనున్నారు. మంగళవారం గ్రామస్తులు మాట్లాడుతూ విజేతలకు నగదు బహుమతి అందజేస్తామన్నారు.

21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

గార్లదిన్నె: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 21న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సతీష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆరో తరగతిలో ప్రవేశానికి 305 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పాఠశాలకు వచ్చినా హాల్ టికెట్లు ఇస్తామన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు విద్యార్థులు పాఠశాల వద్దకు చేరుకోవాలన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉంటుందన్నారు.

బైక్ నుంచి పడి వృద్ధురాలికి గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని బసినేపల్లి శివారులో మంగళవారం బైక్ నుంచి జారి పడి వెంకటలక్ష్మి అనే వృద్ధురాలు గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పామిడికి చెందిన వెంకటలక్ష్మి తన మనవడు విజయకుమార్‌తో కలసి ద్విచక్రవాహనంలో తుగ్గలి మండలం బోడబండ గ్రామంలో దైవదర్శనానికి వెళ్లింది. అనంతరం తిరిగి పామిడికి వెళ్తుండగా బసినేపల్లి శివారులో స్పీడ్ బ్రేకర్ వద్ద వేగంగా వెళ్తున్న బైక్ నుంచి వృద్ధురాలి జారి పడింది. గాయపడిన ఆమెను 108లో గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తికి..

గుత్తి మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ద్విచక్రవాహనం అదుపుతప్పి జక్కలచెరువు గ్రామానికి చెందిన సిద్ధార్థ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108లో గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..



ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



సలకంచెర్వులో జన సందోహం నడుమ ప్రచారం నిర్వహిస్తున్న వీరాంజనేయులు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు విస్తృత ప్రచారం
- పాల్గొన్న ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చెర్మన్ తరిమెల కోనారెడ్డి

శింగనమల: నేను పేదింటి బిడ్డను..సామాన్యుడిని.. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని బందార్లపల్లి, సలకంచెరువు, ఇరువెందల, నాయనవారిపల్లి, ఆనందరావుపేట, నిదనవాడ, రాచేపల్లి గ్రామాల్లో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి , ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి, పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల మతాలు, రాజకీయ భేదం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. దశాబ్దాల నుంచి నాయనవారిపల్లికి తారు రోడ్డును గత పాలకులు వేయలేక పోయారని, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తారు రోడ్డు వేయించారన్నారు. సంక్షేమ పథకాలు అందించాలన్నా అభివృద్ధి పనులు చేయాలన్న సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మొద్దన్నారు. ఎమ్మెల్యేగా తనకు , ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక

నాయనవారిపల్లిలో టీడీపీ నుంచి బెడుదూరి నాగరాజు, బాదే ప్రకాష్ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, మైనింగ్ డైరెక్టర్ జయసుధ, సర్పంచ్ ముత్యాల ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గంగన్న , రంగస్వామి ఆచారి, వైస్ ఎంపీపీ నరసింహులు, ఎంపీటీసీ సునీతమ్మ, నాయకులు ఎస్వీ నారాయణరెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గల శ్రీనివాసులు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నారాయణ, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు గాజుల ఉమాపతి, చెన్నకేశవులు, నారాయణస్వామి, బండి లలిత కళ్యాణి, శివమ్మ, వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, రమణ పాల్గొన్నారు.

నిదనవాడలో పల్లె నిద్ర

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు నిదనవాడ గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఈసందర్భంగా అక్కడ ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలవగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఫ్యాన్‌కు ఓటేసి జేసీని తరిమికొట్టండి





వైఎస్సార్‌సీపీలో చేరిన జేసీ అనుచరులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి (ఇన్‌సెట్) ముచ్చుకోటలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: కల్లబొల్లిమాటలు చెప్పే ముసుగు దొంగల భరతం పట్టాలంటే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని ముచ్చుకోట, వరదాయపల్లి, చిక్కేపల్లి, నామనాంకపల్లి, షేక్‌పల్లి, ధర్మాపురం, సోమనపల్లి, నారాపురం, కొత్తపల్లి, అమ్మలదిన్నె గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముచ్చుకోటలో మాట్లాడుతూ జేసీ సోదరులు ఎన్నికల సమయంలో ప్రజల సమస్యన్నీ పరిష్కరిస్తామని చెప్పి.. గెలిచిన తరువాత పట్టించుకోకపోవడం అలవాటుగా మారిందన్నారు. 35 ఏళ్లలో ఏనాడైనా ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీళ్ల విడిపించారా.. అన్న విషయం మీలో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. ప్రాజెక్టుకు నీరు వదిలితే సమీపంలోని తమ మైనింగ్ గనుల్లోకి నీరు వస్తాయని వారి స్వార్థం కోసం నీరు విడిపించలేదన్నారు. 2019 ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇదే గ్రామానికి వచ్చినపుడు రైతన్నలు ముచ్చుకోట ప్రాజెక్టుకు నీరు విడిపించాలని కోరారన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీరు విడిపించిన తరువాతే మీ గ్రామానికి వస్తానిని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానన్నారు. ఒకరి సపోర్టు లేకుండా నడవలేని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, ప్రస్తుతం టీడీపీ తరఫున బరిలో ఉన్న అస్మిత్‌రెడ్డి మాయమాటలు నమ్మొద్దన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో భూమిలేసి దళితులకు భూములు ఇవ్వాలని ధర్మాపురం పంచాయతీ చిన్నపప్పూరు సమీపంలోని పప్పూరమ్మ మాన్యం సమీపంలో రైతు నుంచి భూమి కొనుగోలుచేసి పేదలకు భూపంపిణీ చేశారన్నారు. అక్కడ అగ్రికల్చరర్ కాలేజీ నిర్మిస్తామని, మీ భూములిస్తే మీ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, 2018లో జేసీ సోదరులు ఎకరా భూమికి రూ.లక్ష ఇచ్చి, బలవంతంగా పేదల పాసుబుక్కులను స్వాధీనం చేసుకున్నారన్నారు. అక్కడ కాలేజీ నిర్మించలేదు.. భూములు కోల్పోయిన రైతు కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు లేవన్నారు. జగన్ ఒక్కడిని ఓడించడానికి టీడీపీ జనసేన,బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయని.. ఎన్ని శక్తులు ఏకమైనా జగనన్న మరోసారి సీఎం కాకుండా ఆపలేరన్నారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచులు వెంగటరాముడు, మూల దివ్య, నొస్సం అశ్విని, మాదినేని రమేష్ నాయుడు, రాగిపిండి గౌతమి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్ నాథరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీలు అనిల్‌కుమార్ రెడ్డి, నారాయణ, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని వీడి 23 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ఎమ్మెల్యే పెద్దారెడ్డి పెద్దపప్పూరు మండలంలోని నామనాంకపల్లిపల్లిలో ప్రచారం చేస్తుండగా పెద్దవడుగూరు మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన జేసీ ముఖ్య అనుచరులు వంశి, నాగిరెడ్డితో పాటు మరో 23 కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలకు ఆకర్షితులమై.. జగనన్న పాలన మెచ్చి తాము పార్టీలో చేరామన్నారు. కిషోర్ కుమార్, విశ్వనాథ్, రామాంజనేయులు, రంగనాయకులు, వెంకటేసు, రంగస్వామి, ప్రతాప్‌రెడ్డి, దివాకర్ రెడ్డి, సాంబశివుడు, అబ్బి రామాంజనేయులు, రాజు, నాగరాజు, జయవర్ధన్‌రెడ్డి, గజ్జి రంగస్వామి, దుబ్బరెడ్డి, నాగిరెడ్డి పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఆర్వో రామభూపాల్‌రెడ్డి, డీఎస్పీ గంగయ్య

తాడిపత్రి అర్బన్: నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులు నియమ నిబంధనలను పక్కాగా పాటించాలని తాడిపత్రి ఎన్నికల రిటర్నరింగ్ అధికారి ఓ.రామభూపాల్‌రెడ్డి, డీఎస్పీ గంగయ్య సూచించారు. ఈ నెల 18న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై మంగళవారం సాయంత్రం వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఆర్వో మాట్లాడుతూ 18వ తేదీ నుంచి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. అభ్యర్థి నామినేషన్‌తో పాటు డిపాజిట్ రూ.10 వేలు చేయాలన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 50శాతం రాయితీ ఉంటుందన్నారు. నామినేషన్లను దాఖలు చేసినప్పటి నుంచిఅభ్యర్థుల వ్యయ (ఖర్చు) సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలన్నారు. నామినేషన్ సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి

తాడిపత్రిటౌన్: మండలంలోని టి.తిమ్మాపురంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ, రూరల్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుత్తిలో ఎన్నికల ప్రచారం

గుత్తి: మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ పీరా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బార్ అసోసియేషన్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ప్రాంతాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, కౌన్సిలర్లు వరదరాజులు, ఫరూక్, అరవింద్, నరేష్, సచివాలయ కన్వీనర్ రంగస్వామి, నాయకులు షఫి, వెల్డింగ్ రవూఫ్, అరుణ్‌కుమార్,అబ్దుల్, మహమ్మద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డికే ముస్లింల మద్దతు

తాడిపత్రిరూరల్: తాడిపత్రిలో ముస్లింల మద్దతు ఎమ్మెల్యే పెద్దారెడ్డికే ఉందని ముస్లిం నాయకులు తెలిపారు. పట్టణంలో మంగళవారం చిన్నబజారు, కుమ్మరవీధిలతో వైఎస్సార్‌సీపీ తరఫున ముస్లింలు ఇంటింటి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ముస్లిం అభ్యున్నతి సాధ్యమన్నారు. ముస్లిం సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించుకుందామన్నారు.

వైవీఆర్‌ను ఎమ్మెల్యే చేసేందుకే రాజీనామా

గుత్తి రూరల్: ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని మరోమారు భారీ మెజారిటీతో గెలిపించేందుకే రాజీనామా చేస్తున్నట్లు శ్రీపురం వలంటీర్లు అన్నారు. మంగళవారం శ్రీపురం గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. అంతకు ముందు వలంటీర్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డిని కలసి మద్దతు తెలిపారు. వలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యేగా వైవీఆర్, సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు గెలిపించేందుకు రాజీనామా చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలంటే జగన్ మరోసారి సీఎం కావాలన్నారు.

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 24వ వార్డుకు చెందిన 14 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. మంగళవారం తమ రాజీనామా లేఖలను వార్డు అడ్మిన్ సెక్రటరీకి అందజేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డిని కలిసి జగనన్న, ఎమ్మెల్యే వైవీఆర్, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణల విజయానికి కష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వలంటీర్లను అభినందించారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

బుక్కరాయసముద్రం: మండల కేంద్రానికి చెందిన పవన్ అనే వ్యక్తికి వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆలూరి రమణారెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సూచిన మేరకు ఆయన అనంతపురంలోని పావని ఆస్పత్రిలో గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి, వైఎస్సార్ సీపీ నాయకులు సాకే లక్ష్మీనారాయణ, చేపల రమణ, రంగ నాయకులు, రాజా, అంజి తదితరులు పాల్గొన్నారు.

జేసీ నాగిరెడ్డి విగ్రహానికి ముసుగు

తాడిపత్రిరూరల్: పట్టణంలోని జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు తాడిపత్రి బ్రాంచి ఆవరణలో జేసీ నాగిరెడ్డి విగ్రహానికి అధికారులు ముసుగు వేశారు. ఎన్నికల నిబంధనలకు బేఖాతరు చేస్తూ జేసీ ప్రభాకర్‌రెడ్డి తండ్రి జేసీ నాగిరెడ్డి విగ్రహానికి ముసుగు వేయకుండా నిర్లక్ష్యం చేశారు. దీనిపై సాక్షి పత్రికలో కథనం రావడంతో ముల్సోపల్ అధికారులు వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జరిగిన నిర్లక్ష్యంపై వివరణ పంపుతూ జేసీ నాగిరెడ్డి విగ్రహానికి ముసుగు వేశారు.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

గుంతకల్లు రూరల్: ఎండలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ ఈ.భ్రమరాంబదేవి సూచించారు. మంగళవారం పట్టణంలోని తిలక్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవిశంకర్, వైద్యులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, డాక్టర్ హరిత, డాక్టర్ అరుణ, డాక్టర్ నవీన్‌కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

తాడిపత్రి అర్బన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని జ్యోతి అపార్ట్‌మెంట్‌లోని మహిళలకు అగ్నిమాపక సిబ్బంది సిలిండర్ అగ్ని ప్రమాదానికి గురైనపుడు మంటలు ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. అగ్నిమాపకశాఖాధికారి మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

యాడికి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండల కేంద్రంలో కోటవీధిలో నివసిస్తున్న లక్ష్మిశెట్టి రంగనాయకులు 10 మద్యం బాటిళ్లను మండల కేంద్రంలోని కుంటలో మంగళవారం రాత్రి విక్రయిస్తున్నాడనే సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. నిందితుడిని అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు వీరా ప్రచారం

శింగనమల: మండలంలోని ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాల్లో బుధవారం మద్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బాలక్రిష్ణ మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి రావాలని ఆయన కోరారు.